అసత్య ప్రచారం మానుకోవాలి: ఎంఎల్‌సి తోట

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-మండపేట

వైసిపి ప్రభుత్వంపై అసత్య ప్రచారం మానుకోవాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైస్‌మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఇసుక బకాసురుడని ఎల్లో మీడియా ఎత్తి చూపింది ఎవరినో తెలుసుకోవాలన్నారు. టిడిపి హయంలో ఎక్కడ పేదలకు సెంటు భూమిచ్చిన దాఖలు లేవన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ వెతలు

- మూడు వంతెనలు నిర్మిస్తే కొంతవరకు సమస్యకు పరిష్కారం
- స్నిగల్ వ్యవస్థ మెరుగుపరచాలి, వన్‌వే నిబంధనలు అమలుచేయాలి
- చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో నిలిచిపోయిన వాహనాలు,

ప్రజాశక్తి అమలాపురం

అమలాపురం పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి రానున్న ఉగాదికి రెండు సంవత్సరాలు కాలం పూర్తవుతోంది. అయినా కూడా ఇంకా జిల్లాకు బాలారిష్టాలు తప్పడం లేదు. జిల్లాలో నేటికీ పలు సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య పట్టణంలో జఠిలంగా మారింది. అమలాపురం జిల్లా కేంద్రంగా మారినా కూడా ట్రాఫిక్ సమస్య పట్టణాన్ని పట్టి పీడిస్తోంది. అమలాపురంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధానంగా ఇరుకు రహదారులు, నిబంధనలు, పాటించని వాహన చోదకులు సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం రహదారిపైనే పార్కింగ్ చేయడం మరోవైపు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు ప్రధాన కారణంగా ఉన్నాయి. వీటికి తోడు అమలాపురం పట్టణం స్థానిక హైస్కూల్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటైన షాపింగ్ మాల్స్ తో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందిగా మారింది.దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనితో రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు.

ఏ ప్రధాన కూడలికి వెళ్లినా ఈ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవ్వాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అమలాపురం పట్టణంలో సుబ్బారాయుడు చెరువు నుంచి హై స్కూల్ సెంటర్ ,శ్రీరాంపురం, ముస్లిం వీధి, ముమ్మిడివరం గేట్, నల్ల వంతెన, ఎర్ర వంతెన, కె.అగ్రహారం, గడియార స్తంభం సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, ఈదరపల్లి వంతెన వంటి ప్రధాన రహదారుల్లో నిత్యం వాహనాలు నిలిచి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారవుతోంది. నగరంలో ప్రధాన కూడలలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ ఏర్పాటు చేశారు కానీ సాంకేతిక కారణాలతో ఇంకా ప్రారంభించలేదు. ప్రస్తుతానికి ట్రాఫిక్ సిబ్బందితోనే ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌లో నియంత్రించడం జరుగుతుంది. ప్రస్తుతం అమలాపురం పట్టణం జిల్లా కేంద్రమైంది. కనుక ప్రధాన కూడలలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ పునరుద్ధరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అలాగే ఈదరపల్లి, నల్ల వంతెన, ఎర్రవంతెన ప్రాంతాల్లో ఇప్పుడున్న వంతెనలు కాకుండా అదనంగా మరో మూడు వంతెనలు నిర్మిస్తే ఈ ట్రాఫిక్ సమస్య చాలా వరకు పరిష్కారం అవుతోందని అధికారులకు తెలుసు కానీ ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదు. మున్సిపాలిటీ వారు గతంలో రోడ్లకు రెండు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేసే పని ప్రారంభించినా మరలా ఆక్రమణదారులు యథావిధిగా రోడ్డుకి రెండు వైపులా ఉన్నా ఖాళీ స్థలం లో ఆక్రమలు మొదలుపెట్టేశారు. ప్రధానంగా అమలాపురం పట్టణంలోకి ప్రవేశించడానికి ఈదరపల్లి వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీతో వాహనాలు ఎక్కడకక్కడ గంటలకు నిలిచిపోతున్నాయి. అలాగే సాయంత్రం వేళలో పట్టణంలో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు చెందిన బస్సులు ఒకే సమయంలో అన్ని బస్సులు రోడ్లపైకి రావడంతో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. అలాగే సరుకు తరలించే భారీ వాహనాలు అమలాపురం పట్టణంలోకి అనుమతి లేకున్నా ట్రాఫిక్ సిబ్బంది చేతివాటంతో అక్కడక్కడ పట్టణంలోనికి ప్రవేశించిన లారీలు ట్రాఫిక్ సమస్యకు మరో కారణం అవుతున్నాయి. అమలాపురం పట్టణంలో రోడ్లు పూర్తిగా వెడల్పు చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రధాన కూడల్లలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ మెరుగుపరచాలని వన్ వే నిబంధనలు అమలు చేస్తే కొంత ట్రాఫిక్ సమస్య తగ్గవచ్చు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో కంటే ట్రాఫిక్ మరింత పెరిగింది

ఉద్యోగం నిమిత్తము గత ఆరు ఏళ్లుగా నేను పి గన్నవరం నుంచి అమలాపురం ప్రతిరోజు వస్తూ ఉంటాను. జిల్లా ఏర్పడిన తర్వాత అమలాపురంలో ట్రాఫిక్ సమస్య గతంలో కంటే మరింత పెరిగింది. ఇటీవల డిసెంబర్ నెలలో అమలాపురంలో ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్‌తో సమస్య మరింత పెరిగింది. ప్రతిరోజూ ట్రాఫిక్ లో చిక్కుకుని ఆలస్యంగా ఉద్యోగానికి వెళితే రోజు మాటలు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఏదైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నా.

-కె.రామకృష్ణ, ప్రయివేటు ఉద్యోగి, పి.గన్నవరం

సాయంత్రం ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు

నేను అమలాపురం పట్టణంలో ఒక ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నాను. ప్రతి రోజు బోడసకుర్రు మీదుగా అమలాపురం గడియారస్తంభం సెంటర్ దాటి వెళ్లాల్సి ఉంది. హైస్కూల్ సెంటర్లో ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్స్ వల్ల సాయంత్రం స్కూలు వదిలే సమయానికి ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోతోంది. దీంతో సమయానికి గమ్యస్థానానికి చేరుకోకపోతే పిల్లల తల్లితండ్రులు కంగారు పడే అవకాశం ఉంది. ట్రాఫిక్ సమస్య వల్ల ప్రతిరోజు బస్సు సమయానికి వెళ్ళకుండా ఆలస్యం అవుతుంది. సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

-కె.దుర్గారావు, ప్రయివేటు బస్సు డ్రైవర్, అమలాపురం

కోడి కత్తి కేసులో శ్రీనుకు బెయిల్ ఇవ్వాలి

దళిత ప్రజా సంఘాల నిరసన

నిరసన తెలుపుతున్న దళిత ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

దళిత యువకుడు జనిపెల్ల శ్రీనివాస్ అలియాస్ కోడికత్తి శ్రీను కేసులో సిఎం జగన్ కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇచ్చి, కోడి కత్తి శ్రీనుకు బెయిల్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ లో ఆదివారం సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అయిదేళ్లగా జైలులో మగ్గుతున్న కోడి కత్తి శ్రీను విషయంలో సాక్ష్యం చెప్పాల్సిన సిఎం జగన్ కోర్టుకు హాజరు అవ్వకుండా దళిత యువకుని పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.కోడి కత్తి శ్రీను జైలులో మగ్గుతుంటే వద్ధురాలు అయిన తన తల్లి బతకలేని పరిస్థితిలో ఉందన్నారు. కనీసం సిఎం జగన్‌కు మానవతా దృక్పథం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ కోడి కత్తి కేసు విషయంలో ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చినప్పటికీ అయిదు సంవత్సరాలుగా కోడి కత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. కోడి కత్తి శ్రీను పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే విడుదల చేయాలని, సిఎం జగన్ కోడి కత్తి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కోడి కత్తి శ్రీను కు అండగా రాష్ట్రవ్యాప్తంగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు డిబి.లోక్, జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, సాపే బాల రవి, గిడ్ల వెంకటేశ్వరరావు, సెట్టుబత్తుల తులసిరావు, తదితరులు పాల్గొన్నారు.

24న సిఎం పర్యటన ఏర్పాట్లపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లిలో ఈనెల 24 న స్థానిక ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు కుమారుడు వికాస్ బాబు వివాహానికి సిఎం జగన్ హాజరుకానున్నారు. సిఎం పర్యటనకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ఆదివారం ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టిబాబు కుమారుని వివాహ వేడుకలకు హాజరవుతారన్నారు. రహదారులు, భవనములు శాఖ అధికారులు అనువుగా ఉన్న చోట హెలీ ప్యాడ్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సిఎం పర్యటన రూటులో కాన్వాయ్, బందోబస్తు ఏర్పాట్లు పోలీసు అధికారులు చేపట్టాలన్నారు. భోజన ఏర్పాట్లు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమన్వయంతో సిఎం పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. తొలుత హెలీ ప్యాడ్ స్థలాన్ని పర్యటన రూట్లను పరిశీలించారు.

చిన్నారులకు స్విమ్మింగ్‌లో శిక్షణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని ర్యాలీ గ్రామంలో స్థానిక కాలువలో ఆదివారం చిన్నారులకు స్విమ్మింగ్ ఉచిత శిక్షణ ఇచ్చారు.

. అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం సామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత డాక్టర్ మోహిత్ సౌజన్యంతో చిన్నారులకు ఈ ఉచిత స్విమ్మింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మోహిత్ మాట్లాడుతూ దైనందిక జీవితంలో స్విమ్మింగ్ ఒక భాగం అయితే ఫిజికల్ హెల్త్ సాధ్యపడుతుందని అన్నారు. అనంతరం శిక్షకుడు గడ్డం వెంకట్రావు చిన్నారులకు స్విమ్మింగ్‌లో మేళకువులను వివరించారు.

కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన

అమలాపురంలో దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం గత 41 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల కొనసాగుతోంది. ఆదివారం జిల్లాలో అంగన్‌వాడీలు కొవ్వొత్తులు వెలిగించి, రిలే నిరాహార దీక్షలు చేసిన నిరసన తెలిపారు.ప్రజాసంఘాల నాయకులు అంగన్‌వాడీలకు తమ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ డిమాండ్లు నెరవేర్చాలన్నారు.

అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని ఆదివారం పలువురు సందర్శించి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో పాల్గొని సంతకం చేశారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కారించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప ,బేబీ గంగారత్నం,ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ముమ్మిడివరం ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షా శిబిరంలో అంగన్ వాడీలు 41 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని, ప్రభుత్వాన్ని మేల్కొలిపే విధంగా చీకటి తొలగలని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమవ్వాలని కోరుతు రిలే నిరసన దీక్షా శిబిరంలోనే కొవ్వొత్తులు వెలిగించి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గా మహేశ్వరి, జయలక్ష్మి లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకుంటూ , సమస్యలు పరిష్కరించాలని 41 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్ వాడి ల కోర్కెలను తుంగలో తొక్కి వారి పోరాట హక్కులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇదేమి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం అంగన్ వాడీల పట్ల నిరంకుశ వైఖరిని వీడి లక్షకు పై బడి ఉన్న అంగన్ వాడీల సమస్యలను రాష్ట్ర కమిటీతో శాంతియుత చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో తలుపులమ్మ, ధనలక్ష్మి, కె.వెంకట లక్ష్మి, విజయ రత్న కుమారి, సత్యవతి, భవాని, అరుణ కుమారి, రమాదేవీలతో పాటు అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు మరియు సహాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంగన్‌వాడీ వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం రామచంద్రపురంలో రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు రామచంద్రపురం, కె. గంగవరం మండలాల అంగన్‌వాడీలు సుమారు 400 మంది మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడీ నాయకులు జహర, విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో నిరవధిక నిరాహార దీక్షలు 5 రోజు కి చేరుకున్నాయి. వారికి మద్దతుగా ఇక్కడ రిలే దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం దుర్మార్గంగా సమ్మె విరమించకపోతే విధులనుంచి తొలగిస్తాము అని చెప్పడాని ఖండిస్తున్నామన్నారు. దీక్ష లో కుర్చున్న వారు కె.దుర్గాభవాని, చంద్రమ్మ, దుర్గాభవాని, వెంకటలక్ష్మి, పద్మ, పి.సుజాత, పి.ప్రభావతి, వరలక్ష్మి తదితరులు ఉన్నారు. సమ్మెలో అంగనవాడి నాయకులు జ్యోతి, లక్ష్మి, రత్నం, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచేది లేదని అన్నారు. ఇటువంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. వెంటనే వేతనాలు పెంచుకున్నట్లు మరో జీవో ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. వర్కర్లతో సమానంగా మినీ వర్కర్లకు వేతనాలు పెంచాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బీమా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలన్నారు. ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలి. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 41 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ ఏడాదిలో దాదాపుగా అన్ని పండగలు ఆకలి పస్తులతో రోడ్లపైన జరుపుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** అంగన్‌వాడీలకు అండగా నిలిచిన సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్‌ను ఆదివారం రాత్రి 10గంటల సమయంలో ఐ.పోలవరం పోలీసులు యానాంలో నివాసం ఉంటున్న ఆయనను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

41వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

మండపేటలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు

ముమ్మిడివరంలో కొవ్వొతులతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రామచంద్రపురంలో అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు

కార్టూ'నిజం'



ఎన్నికల ముందే కట్టు కథలు... ఇప్పుడేమో పిట్ట కథలు... కథలు చెప్పకండి సార్..!!!

సామాజిక బస్సు యాత్ర జయప్రదానికి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలో జరిగే సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. ఆదివారం కె.గంగవరం మండలం గంగవరంలో శెట్టిబలిజ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వైసిపి చేసిన సేవలను, గుర్తు చేస్తూ రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయాన్ని సాధిస్తుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం జగన్ మొదట విజయం సాధించేది రామచంద్రపురం నియోజకవర్గం అని తెలియజేశారన్నారు. కార్యకర్తలంతా వైసిపి విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, పార్టీ నాయకులు పెట్టా శ్రీనివాస్, వట్టికుటి రాజశేఖర్, వోబులనేని రాజ్ కుమార్, గాదంశెట్టి శ్రీదేవీ, కె.గంగవరం మండల వైస్ ఎంపిపిలు నీతిపుడి మధుబాల, కొండ, దూడల నాగేశ్వరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ, దేవస్థానం ఛైర్మన్‌లు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా 'స్పందన'

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 22 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధ్ధావిధిగా జరుగునని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు కోరాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల సంక్షేమానికి కార్యవర్గం కృషి చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి కె.బోసు బాబు
- వ్యవసాయ అధికారుల కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గంతో జిల్లా వ్యవసాయఅధిఆకారి కె.బోసుబాబు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఉద్యోగులకు విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారి సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ అధికారి కె.బోసుబాబు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల్లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని ఆడిటోరియం హాలు నందు వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.బాల భాస్కర్ అధ్యక్షతన నూతనంగా ఏర్పడిన జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా కాకి నాగేశ్వర రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు(ఆలమూరు), ఉపాధ్యక్షునిగా కె.ప్రభాకర్, వ్యవసాయ అధికారి (రాయవరం), జనరల్ సెక్రటరీగా ఎస్.రాకేష్, వ్యవసాయ అధికారి (మలికిపురం), జాయింట్ సెక్రటరీ గా ఎన్‌విపి.సత్య నారాయణ వ్యవసాయ అధికారి(అల్లవరం), ట్రెజరర్‌గా కె.సునీత, వ్యవసాయ అధికారి (అమలాపురం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.ప్రవీణ్(జనరల్‌సెక్రెటరీ), బి.మురళీ కష్ణ(ట్రెజరర్)లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంవి.రామారావు, వ్యవసాయ అధికారి ఎస్. ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 192 బీర్ సీసాలు, 174 విస్కీ సీసాలు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు ఈ విషయమై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. రౌతులపూడి బ్రిడ్జి వద్ద 30 లీటర్ల నాటుసారా మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని వెల్లడించారు.

సరుకులు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

బాధితులకు హిజ్ మినిస్ట్రీస్ చేయూత

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రంగవల్లి నగర్ కాలనీలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు హిజ్ మినిస్ట్రీస్ సంస్థ ఆదివారం చేయూతనిచ్చి ఆదుకుంది. ఆ సంస్థ అధినేతలు, పాస్టర్ సురేంద్ర నీలు దంపతులు, పాస్టర్ సుదర్శన్, ప్రియ దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నగదు, బియ్యం ప్యాకెట్లు, కిరాణా నిత్యవసర సరుకులు, వంట పాత్రలు, కూరగాయలు, రైస్ కుక్కర్లు, బకెట్లు, దుప్పట్లు అందజేశారు. హిజ్ మినిస్ట్రీ సేవలను పలువురు అభినందించారు.

విగ్రహాల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కలువపువ్వు సెంటర్లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల నిర్మాణ పనులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గరాణి, ఎంపిపి ఉండమట్ల వాసు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకష్ణ, ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, పట్టణ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజులతో కలిసి పరిశీలించారు. ఈనెల 26న జరిగే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి దళిత నాయకులు, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుల అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చంద్రబాబును కలిసిన బోనం

ప్రజాశక్తి-రాజోలు

మండపేట బహిరంగ సభలో పాల్గొనడానికి ఈ నెల20న వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని కోనసీమ రైతు పరిరక్షణ సమితి ముఖ్య సలహాదారుడు బోనం నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకం లేకుండా జరగాలని, చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తాను 368 రోజులు హనుమాన్ దీక్ష చేపట్టిన వివరాలను పుస్తకరూపంలో చంద్రబాబుకు అందించానని అన్నారు. స్వామి వారికి అలంకరించిన దీవల పీతాంబరాన్ని, పూజ చేసిన గంధ సింధూరాన్ని కూడా చంద్రబాబుకు ఇచ్చానని బోనం తెలిపారు.

గోశాల ప్రారంభం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ సన్నిధిలో దాతలు విరాళం రూ.6 లక్షలతో నిర్మించారు. ఈ గోశాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు మురమళ్ళ వాసులు చీకట్ల చిన్నయ్య, ఆదిలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి గోశాలను ప్రారంభించారు. బాలబాలాజీ ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి మాట్లాడుతూ ఈ గోశాల్లో ప్రతీ రోజూ గోపూజ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

అర్తమూరులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

మండపేట మండలంలోని అర్తమూరు గ్రామంలో 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు టిడిపి ప్రకటించిన పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పటానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి పాలనలో విద్యుత్తు, ఆర్‌టిసి, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరకుల ధరలు విపరీతంగా పెరిగి, సామాన్యుల జీవనం భారంగా మారిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల రామకష్ణారెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్ బాద గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో కడియాల వీరవెంకట లక్ష్మికి చెందిన తాటాకు ఇల్లు కాలిపోయింది. ఇంటితో పాటు సామగ్రి కూడా కాలిపోవడంతో సుమారు రూ.1 లక్ష ఆర్థికంగా నష్టం వాటిల్లిందని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు తెలిపారు. గ్రామ కార్యదర్శి వి.సుబ్రహ్మణ్యం, వాలంటీర్లు, రెవెన్యూ, సిబ్బంది, వార్డు సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

ప్రజాశక్తితో డిఎస్‌డిఒ శేషగిరి

ముఖాముఖి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు జిల్లాలో యువత ఉత్సాహంగా పాల్గొంటుందని ని క్రీడా ప్రాధికార సంస్థ (డిఎస్‌డిఒ) జిల్లా అధికారి డిఎంఎం.శేషగిరి తెలిపారు. గతేడాది డిసెంబర్ 26న ఈ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. శ్యాప్ విసి అండ్ ఎమ్‌డి ధ్యాన్ చంద్ రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న పోటీలను తిలకించారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకూ ఈ పోటీలను నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి డిఎంఎం శేషగిరి పలు విషయాలను వెల్లడించారు.

యువతలో విశేష స్పందన

ఆటల పోటీలలో పాల్గొనేందుకు యువత నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో 512 సచివాలయాల పరిధిలో 1,74,953 మంది క్రీడాకారులు పేర్లను నమోదు చేసుకున్నారు. పురుషులు 1,07,184 మంది కాగా మహిళలు 67,769 మంది ఉన్నారు. క్రికెట్ పోటీలకు 66,009 మంది బాడ్మింటన్‌కు 19,239 మంది వాలిబాల్‌కు 35,422 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. కబడ్డీ పోటీలకు 35,939 మంది, ఖోఖోకు 36,063 మంది పేర్లను నమోదు చేసుకున్నారు. ఇప్పటికే గ్రామ, వార్డు స్థాయిలో పోటీలు పూర్తయ్యాయి. మండల స్థాయి పోటీలు జరుగుతున్నాయి.

ప్రయివేటు స్థలాల్లోనూ పోటీల నిర్వహణ

ఆడుదాం ఆంధ్రా అవసరాల రీత్యా 362 క్రీడామైదానాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. పట్టణ ప్రాంతాలలో క్రీడా మైదానాల కొరత ఉండటంతో దశల వారీగా పోటీలు నిర్వహిస్తున్నాము. కొన్ని ప్రాంతాల్లో ప్రయివేటు స్థలాలను తీసుకుని అందుబాటులోకి తెచ్చాం. క్రికెట్ కోసం 196 మైదానాలు, బాడ్మింటన్ కోసం 307, వాలీబాల్‌కు 335, కబడ్డీ కోసం 330, ఖోఖో కోసం 322 క్రీడా మైదానాలు వినియోగిస్తున్నాం.

జనవరి 10 నుంచి మండల స్థాయి పోటీలు

ప్రతి సచివాలయం పరిధిలో క్రీడా పోటీలు జరుగుతున్నాయి. 20 జట్లు పాల్గొంటున్నాయి. డిసెంబరు 26 నుంచి జనవరి 9 వరకూ గ్రామ, వార్డు స్థాయిలో పోటీలు జరిగాయి. జనవరి 10 నుంచి 23 వరకూ మండల స్థాయిలో పోటీలు జరుగనున్నాయి. 24 నుంచి 30 వరకూ నియోజక వర్గ స్థాయి, 31 నుంచి ఫిబ్రవరి 5 వరకూ జిల్లా స్థాయి, ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకూ రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగనున్నాయి. గ్రామ వార్డు స్థాయిలో గెలుపొందిన టీములకు టీషర్ట్‌లు, క్యాప్‌లు అందించాం. మండల స్థాయిలో ప్రొఫెషనల్ కిట్స్ అందించాం.

ప్రోత్సాహక బహుమతులు

ఈ ఆటల పోటీలలో నియోజక వర్గ స్థాయిలో గెలపొందిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.35వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులు ప్రకటించింది. బాడ్మింటన్‌లో ప్రథమ బహుమతికి రూ.20వేలు, ద్వితీయ బహుమతికి రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేల చొప్పున అందించనున్నాం. జిల్లా స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. బాడ్మింటన్‌కు ప్రథమ, ద్వితీ, తృతీయ విజేతలకు రూ.35వేలు, రూ.20వేలు, రూ.5వేలు చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు.

పార్టీలో చేరిన వారితో సత్యప్రభ

టిడిపిలో 50 కుటుంబాల చేరిక

ప్రజాశక్తి- రౌతులపూడి

టిడిపితోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్య ప్రభ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. మండలంలోని ఎ.మల్లవరంలో వైసిపికి చెందిన లెక్కల జోగి బాబు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు సత్యప్రభ సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మహాశక్తి, యువగళం, అన్నదాత, బిసిలకు రక్షణ చట్టం పథకాలతో అన్ని వర్గాలకూ సంక్షేమ పాలన అందించడమే ధ్యేయంగా చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలులు గొల్లపల్లి బుజ్జి, గంటిమల్ల రాజ్యలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, ఎంపిటిసి సోమరౌతు రవి, నాయకులు లెక్కల రాము, పైల సాంబశివరావు ఉన్నారు.

గోపాలపురంలో సంకల్పయాత్ర

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని కె.గోపాలపురంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కో ఆర్డినేటర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాలు అభివద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అవసరాల పార్థసారథి, కామినేని జయశ్రీ, వత్సవాయి వరహాల బాబు, ఎంపిడిఒ వెంకటరామన్, తహశీల్దారు కెవివి.సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి మూర్తి, కార్యదర్శి తరంగిణి, ఎపిఎం సన్యాసిరావు, ఎంఇఒ నాయక్, ఎపిఒ గంగా భవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కిరణ్ కంటి ఆసుపత్రి వార్షికోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందచేయడం కిరణ్ కంటి ఆసుపత్రి ధ్యేయమని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక రూరల్ మండలం పెనుమర్తిలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి 31వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒఎన్‌జిసి ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్ రిలియన్స్ ఇండస్ట్రీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ కూయారె భక్షి కోరమండల్ సీనియర్ అసోసియేటె వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.శ్రీనివాసరావు కాకినాడను పోర్ట్సు వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ సత్యరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించిన వివిధ సంస్థల ప్రతినిధులను సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రి మాట్లాడుతూ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి అంధత్వ నిర్మూలనలో చేసిన కృషిని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించిన వారి ప్రెజెంటేషన్ రూపంలో అందరికీ వివరించారు. 31 సంవత్సరాలుగా శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో సుమారు 4 లక్షల మంది ప్రజలకు కంటి ఆపరేషన్లు చేసినట్టు చెప్పారు. 90 శాతం ఆపరేషన్లు పేదలకు ఉచితంగా చేసినట్టు చెప్పారు. సుమారు 39 లక్షల మందికి పైగా ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందజేసినట్టు చెప్పారు. ఆసుపత్రి సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఔన్ ఉదయ్ కుమార్ డైరెక్టర్ డాక్టర్ హిమబిందు, డాక్టర్ పర్మిల శాంత, విజయలక్ష్మి, శ్రీకిరణ్ సిఎస్ఆర్ హెడ్ రామ్ ప్రకాష్, శ్రీ కిరణ్ ఆసుపత్రి డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం

సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఏ రాజకీయ పార్టీల్లో ఉన్నా తూర్పు కాపులు తమ సమస్యలపై సమిష్టిగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పిసిని చంద్ర మోహన్ పిలుపు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన షాదీఖానాలో ఏర్పాటు చేసిన తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో చంద్రమోహన్ మాట్లాడారు. జనసేన జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ మాట్లాడారు. బడ్డుకొండ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-కోటనందూరు

భీమవరపుకోటలో ఆదివారం అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయింది. సీలి దుర్గాభవాని వంట చేస్తుండగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో ఇల్లు పూర్తిగా కాలి బూడిదయ్యింది. దీంతో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.రెండు లక్షల నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు. సర్పంచ్ జగడాల వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొత్తపల్లి మాణిక్యాలరావు పరామర్శించి నిత్యావసర అందించారు.

బాధితులకు సాయం అందిస్తున్న దాతలు

నరసింహారావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

గ్రామీణ ప్రాంతాల్లో విద్య, సామాజిక రంగాల్లో చేస్తున్న కృషికి ఎల్‌టై ఇంటర్నేషనల్ కన్వీనర్ జెవిఎల్.నరసింహారావుకు అంతర్జాతీయ అవార్డు రావడం ప్రశంసనీయమని అమలాపురం ఎంపి చింతా అనురాధ అన్నారు. మండలంలో ఠానేలంక మొల్లి గ్రామానికి చెందిన జె.నరసింహారావు ఆంగ్ల ఉపాధ్యాయునిగా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం ఆయన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల భాషపై అవగాహన కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తున్నారు. ఈ సేవలకు గాను ఎల్‌టై అంతర్జాతీయ సంస్థ 'వాల్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్' ఇంటర్నేషనల్ స్టార్ అవార్డ్స్'లకు నరసింహారావును ఎంపిక చేసింది. అవార్డు గ్రహీత ఎంపీ అనురాధ క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. నరసింహారావు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అవార్డు గ్రహీత పలువురు అభినందించారు.

అవార్డు గ్రహీతను అభినందిస్తున్న ఎంపీ అనురాధ

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు బాలుర ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన తరువాత మొట్ట మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రాజోలు యూత్ క్లబ్ ఆవరణలో జరిగింది. 1969 సంవత్సరంలో ఎస్-ఎస్‌సి మొదటి బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా బందా సూర్యనారాయణ చొరవతో ఒక చోట సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బందా సూర్యనారాయణ మాట్లాడుతూ తమ బ్యాచ్‌కి పదవతరగతి పూర్తి అయ్యి సుమారు 55 సంవత్సరాలు పూర్తి అయ్యిందని అన్నారు. తామంతా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలుగా, రాజకీయ, వ్యాపార వేత్తలుగా స్థిరపడ్డామని అన్నారు. రాజోలుకు చెందిన కోళ్ల వెంకన్న మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా తాము ఆత్మీయ సమ్మేళనం పేరుతో సంక్రాంతి పండుగ అయిన మొదటి ఆదివారం సమావేశ మవుతున్నామని అన్నారు. మద్రాసు, తెలంగాణ, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో స్థిరపడిన స్నేహితులను ఈసందర్భంగా కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

సౌకర్యాలపై బృందానికి వివరిస్తున్న చైర్మన్

వెంకన్న ఆలయం పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ బృందం ఆదివారం సందర్శించింది. ఈ బృందం ఆలయానికి వచ్చే యాత్రికులకు సౌకర్యాల కల్పనపై వివరాలు సేకరించారు యాత్రికులకు సౌకర్యాలు కల్పించేందుకు కొత్తపేట ఎంఎల్ఎ ప్రభుత్వ, విప్ చిర్ల జగ్గి రెడ్డి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పర్యాటక శాఖ ముఖ్యంగా ఆధ్యాత్మిక పర్యాటక విభాగం ద్వారా 'వాడపల్లి వెంకన్న ఆలయం అభివద్ధికి ఆర్థికపరమైన, మౌలికపరమైన సహాయ సహకారాలు అందించడంతోపాటు సౌకర్యాలు కల్పించాలని కేంద్ర పర్యాటక శాఖ దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లారు. వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖకు సంబంధించిన ఇద్దరు బృందం ఆదివారం వాడపల్లి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు వాడపల్లి గ్రామం అంతా పరిశీలించి యాత్రికులకు ఎటువంటి అవసరాలు కావాలి, వాటికి ఉన్న అవకాశాలు ఏమిటి, అనేదానిపై పరిశీలన చేసి ఈనెల 25న జరగనున్న సమావేశమునకు నివేదికను అందిస్తామన్నారు. ఆలయ చైర్మన్ రమేష్ రాజు మరియు ధర్మకర్తలు ఈ బృందానికి పలు అంశాలను వివరించారు. ఈ క్షేత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పలు అభివృద్ధి పనులు చేయటంకు రూ.25కోట్లకు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 7599/2023-జి-1 తేది. 20-01-2024

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్డు అయిన పావురాల తూము నుండి మూడు గుళ్ళ జంక్షన్ నందు భవిష్యతులో అభివృద్ధి చేయవలసిన రోడ్ల నిమిత్తము ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలములు అవసరమై యున్నందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పై తెలిపిన రోడ్ల విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు బదులుగా Transferable Development Right Certificate (TDRC) నకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనియున్నారు.

ఇందు పై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms. No. 119, MA&UD, Dept. Dt. 28-03-2017 మరియు తదుపరి ఉత్తర్వులు G.O.Ms. No. 180, MA&UD, Dept. Dt. 01-10-2020 అనుసరించి రోడ్డు విస్తరణకు కావలసిన స్థలమును స్వాధీనపరచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడింది. మరియు సదరు Transferable Development Right Certificate జారీ చేయుటకు ప్రభుత్వము వారు మెమో నెం. 2250050/M2/2023, MA&UD, Dept. Dt. 30-10-2023 నందు TDR పరిశీలన కమిటీని నియమించియున్నారు. అందు పై సదరు కమిటీ ది. 20-01-2024వ తేదీన సమావేశమై సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate జారీ చేయుటకు ఆమోదించియున్నారు.

S. No.	Name of the Application	Location of the Site Affected	Survey Number	Extent Affected in Road Widening as per MasterPlan/Area Development Plan in Sq.m.	Master Plan Road/ Area Development Plan Road/ Connecting Road	Application Number/ date	Urban/ Rural	Remarks
1	Anusuri Krishnajuna	Door No. 16-22-7/1, Dairyfarm Road	133/3B & 133/6B	216.38	Master Plan Road	03871 dt.23/11/ 2023	Urban	
2	Kola Meenakshi	Nearest Door No. 3-17-47/ 5i/8a	43/2 Part	250.83	Master Plan Road	4124 dt.2/1/ 2024	Urban	
3	Madduri Naga Satyaveni	Nearest Door No. 3-17-47/ 5i/8a	43/2 Part	202.34	Master Plan Road	4125 dt.2/1/ 2024	Urban	

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈక్రింది సంతకము దారునకు లిఖిత పూర్వకముగా తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/- **కమిషనరు,** కాకినాడ నగరపాలక సంస్థ

లింకు దస్తావేజులు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ తొర్రేడు గ్రామానికి చెందిన మరువాడ దుర్గా సాయి కృష్ణ భార్య మరువాడ దుర్గా ప్రసన్న గారికి తంగెళ్ళమూడి పాండురంగారావు భార్య తంగెళ్ళమూడి చంద్రమ్మ గారి ద్వారా సంక్రమించిన రిజిస్ట్రేషన్ నెంబర్: 766/2013 గల స్థలానికి సంబంధించి 122 చదరపు గజాల ఖాళీ స్థలంతో అందున గల డోర్ నెంబర్: 105/1 ఇంటికి సంబంధించిన లింకు దస్తావేజులు రాజమండ్రి వెళు తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది చిరునామాకు తెలుపగలరని కోరుతున్నారు.

చిరునామా:

మరువాడ దుర్గా సాయి కృష్ణ.
S/O సుభారమేష్.
1వ వార్డు, తొర్రేడు
రాజమండ్రి రూరల్.
పిన్ కోడ్: 533293.
CONTACT NO : 7997776972.

IN THE COURT OF THE HON'BLE V[TH] JUNIOR' CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERBAD

O.S.NO. 1580 OF 2022

Between:

M/s. Aurobindo Pharma Ltd., ...Plaintiff

AND

Y. Sai Mohan & Others ...Defendants

To,

1. Y. Sai Mohan S/o Y. Krishna Kumar BLOCK NO 95; Rajiv Gruhakalpa Apartments FF8, 5TH Street, Sambamurthy Nagar Kakinada, East Godavari- Dist, AP-533001- Def No.1

2. P.Revanth Kumar S/o. P.Subbarao BLOCK NO 95, Rajiv Gruhakalpa apartments FF8,5TH Street Sambamurthy Nagar Kakinada, East Godavari Dist- AP-533001 Def No:3

WHEREAS the Plaintiff Company filed the above suit against you for recovery of damaged, the above suit is posted to 13-2-2024 for your appearance, you are hereby summoned to appear either in person or through your pleader with your defence if any at 10.30 a.m., on the above said date before the Hon'ble Court failing which the suit will be heard and determined exparte.

// BY ORDER OF THE COURT//
K. VENU GOPAL REDDY
K. NARA SIMHA REDDY
ADVOCATE'S
FLAT NO: B-209; B-BLOCK
GAYATHRI NAGAR
ALLAPUR, HYDERBAD-144

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 1/2024

Between:

Borsu Anjaneyulu, S/o. Veera Swami, Hindu, aged 34 years, No avocation, R/o. D.No. 7-77, Palla Venkanna gari Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist., JCJC, Rajamahendravaram ***...Petitioner***

AND

1) Tadala Venkatesh, S/o. late Satyanarayana, Hindu, Business, aged 40 years, R/o Palla Venkanna gari Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

2) Padala Durga Rao, S/o. late Venkanna, Hindu, Business, aged 35 years, R/o. Pallalamma Amma vari Veedhi, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

3) Pattapu Ganapathi, S/o. Subba Rao, Hindu, Business, aged 28 years, R/o. D.No. 5-138, Tower Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

4) Bodapati Satish, S/o. Konda, Hindu, Business, aged 27 years, R/o. Sri Mahalakshmi Amma vari Veedhi, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

5) Shelam Naresh, S/o. Pallayya, Hindu, aged 45 years, Private Job, C/o. Satyadeva Nursery, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

6) Pantam Chanti, S/o. Suryanarayana, Hindu, aged 38 years, Business, R/o. Kotha Ramalayam Temple Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

7) Kotti Veerababu, S/o. Satyanarayana, Hindu, Business, aged 30 years, R/o. Near Rayapati Adiyya House, Sri Mahalakshmi Amma vari Veedhi, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

8) Borra Sai, S/o. Appa Rao, Hindu, Business, aged 29 years, Pallalamma Amma vari gudi Veedhi, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

9) Eeli Veera Venkata Satyanarayana, S/o. Dhanayya, Hindu, Business, aged 38 years, R/o. Sri Musalamma Talli gudi Veedhi, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

10) Pembanaboyina Chakra Rao, S/o. not known, Hindu, Cultivation, aged 42 years, Shivalayam Street, Kondagunturu Village, Rajanagaram Mandal, E.G.Dist.,

11) Pattapu Parvathi, W/o. late Satyanarayana, Hindu, House wife, aged 48 years, R/o. Dr.No. 6-209, Sri Mahalaxmi Temple Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

12) Aala Chinnababu, S/o. Malli Babu, Hindu, Business, aged 48 years, R/o. Old Ramalayam Street, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

13) Nagireddy Ayyappa, S/o. not known, Hindu, Private Job, aged 28 years, R/o. Vinayaka Temple Street, Burrilanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

14) Topati Vijay Kumar, S/o. Not known, Hindu, Private Job, aged 28 years, R/o. Vinayaka Temple Street, Burrilanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

15) Borse Sai Madhav, S/o. Pullayya, Hindu, Business, aged 22 years, R/o. Palla Venkanna gari Street, Burrilanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

16) Abbireddy Prasad, S/o. Not known, Hindu, Nursery Job, aged 38 years, R/o. Kothapalli Ramakrishna gari Street, Burrilanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

17) Bhimana Devi Maikanta, S/o. Not Known, Hindu, Nursery Job, aged 35 years, R/o. Sri Subrahmanyam gudi Veedhi, Veeravaram (V), Kadiyam Mandal, E.G.Dist.,

18) Pilla China Apparao, S/o. Not Known, Hindu, Business, aged 36 years, Kadiyapulanka Village, Kadiyam Mandal, E.G.Dist.,

19) Bajaj Finance Limited, Rep. by its Branch Manager, D.No. 36-7-14, 2nd Floor, Koduri Square, Beside Suryadeep School, Innespeta, Rajahmundry.

...Respondents

పై గ్రంథములో పిటిషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 31-01-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చుడమైనది.

వాయిదా: 31-01-2024

పి.రామలింగారెడ్డి, MBA, LLB
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
22-1-2024 సెల్: 9848288889